IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT HUZURBAD
I.A. No.491 of 2018
in
O.S. No. 34 of 2012
Between:-
Meer Ahmad Hussain ...Petitioner/Plaintiff
AND
Burra Kanukaiah & Another ...Respondents/Defendants
TO
R3) Burra Laxmi W/o. Kanakaiah, Aged 72 years, Occ:House-mekar
R4) Burra Bhaskar S/o. Kanakaiah. Aged: 45 years, Occ: Business
R5) Burra Manohar S/o. Kanakaiah, Aged: 43 years, Occ: Business
All are R/o. H no 9-2-82 near old municipal office Jammikunta Town & Mandal of Karimnagar District.
Please take notice, where as the above named Petitioner/ Plaintiff filed a petition under order 22 rule 4 C P C Further the Petitioner/ Plaintiff sent several notices through court and register post, but it is report that you are not available. Hence the Hon'ble Court issued notice to you through paper publication. Therefore the above case is posted on 03-12-2024 at 10-30 am. for your appearance, before this Hon'ble Court. Hence you may present on the above said date, by in person or along with your counsel and admit the claim of the plaintiff or oppose the same. In case of default the petition will be heard and determined in your absence.
"By the order of the court"
Sd/- **J. SATYANARAYANA RAO**
Advocate
H.No.3-7-882, Vavilalapally
Karimnagar Cell: 9940517091

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా బరిబల్ల హరిప్రసాద్ S/o. మల్లేశం R/o. చెర్లబూత్కూరు, కరీంనగర్ మం&జిల్లా గారు కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తీగలగుట్టపల్లిలో సర్వేనెంబర్లు 296, 297, విస్తీర్ణం 180.55 చ.గ.లలో నిర్మితమైన గృహము నెం. 13-4-69/49/1B, గలదానిని ఖుద్సియా తన్వీర్ W/o. సయ్యద్ ఆజం పాషా R/o. ముకరంపుర, కరీంనగర్ గారి నుండి ఖరీదు చేయుటకు ఒప్పందం చేసుకుని లోను నిమిత్తము M/s.శ్రీరాం హౌజింగ్ ఫైనాన్స్ లి॥ కరీంనగర్ బ్రాంచ్ గారిని సంప్రదించినారు. లోగడ ఇట్టి ఇంటి ప్లాటును ఖుద్సియా తన్వీర్ గారు కాంతాల రమాదేవి W/o.సంపత్‌రెడ్డి R/o. బొమ్మకల్, కరీంనగర్ గారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజు నెం. 8850/ 2011 ద్వారా ఖరీదు చేసినారు.ఇట్టి డాక్యుమెంటుకు సంబంధించిన ఒరిజినల్ లింకు డాక్యుమెంటు రిజిష్టర్డ్ అగ్రిమెంట్ ఆఫ్ సేల్ కం GPA డీడ్ నెం. 8842/2005 గలది. పోయినదని ఖుద్సియా తన్వీర్ గారు తెలిపినారు. కావున ఇట్టి దస్తావేజు పై గాని లేదా పై ప్రాపర్టీ పై గాని ఎవరైనా అభ్యంతరములు ఉన్న యెడల వ్రాతపూర్వక ఆధారాలతో (7) రోజులలో క్రింది చిరునామాలో గల వారికి తెలుపగలరు. లేని యెడల ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి సదరు లోను మంజూరు విషయంలో M/s. శ్రీరాం హౌజింగ్ ఫైనాన్స్ లి॥ కరీంనగర్ బ్రాంచ్‌వారు ప్రోసీడుకాగలరు.
సం/- ఇట్లు: **సాన చంద్రమోహన్**
అడ్వకేట్ (TS/138/1995) ప్లాట్ నెం.303,
శ్రీసాయి ఎవెన్యూ ముకరంపుర, కరీంనగర్.
సెల్ :9666077777, 9141499999

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా పెత్తం వేణు, తండ్రి: రామయ్య, నివాసం: ఇ.నెం. 9-3-159, సమాన్ స్ట్రీట్, కరీంనగర్ గారు సాదమేని కిషోర్ కుమార్ తండ్రి॥ గురుముఖ్ దాస్, నివాసం: ఇ.నెం. 9-1-290, భగత్‌నగర్, కరీంనగర్ గారి నుండి రిజిష్టర్ సేల్ డీడ్ దస్తావేజు నెం. 3649/2010, తేది: 23-04-2010 ద్వారా ఖరీదు చేసియున్నారు.
లోగడ 1) భూంపల్లి మహేందర్‌రెడ్డి, 2) భూంపల్లి దేవేందర్‌రెడ్డి, 3) భూంపల్లి సురేందర్ రెడ్డి, 4) పైడిపల్లి జగదీశ్ కుమార్, 5) పైడిపల్లి సవిత, 6) జోగిపల్లి పద్మశ్రీ, 7) M/s. శ్రీ వెంకటసాయి బిల్డర్స్ & డెవలప్స్ గార్ల నుండి రిజిష్టర్ సేల్ డీడ్ దస్తావేజు నెం. 3477/2008, తేది. 04-06-2008 ద్వారా సాదమేని కిశోర్ కుమార్ తండ్రి॥ గురుముఖ్ దాస్ గారు ఖరీదు చేసియున్నారు.
ఇట్టి ఒరిజినల్ దస్తావేజు నెం. 3477/2008. తేది: 04-06-2008 (ఎస్.ఆర్.ఓ. కరీంనగర్) గల దస్తావేజు శ్రీ సాదమేని కిశోర్ కుమార్ గారు ప్రయాణ సమయం నందు పొగొట్టుకున్నారని తెలిపినారు.
షెడ్యూలు ఆస్తి వివరములు:
సర్వే నెం. 1119, 1120, 1121 లలో విస్తీర్ణం 30.00 చ॥గజాలు, మారుతి రెసిడెన్సీ, ఇ.నెం. 2-10-32, ప్లాట్ నెం. 3, సెకండ్ ఫ్లోర్, ముకరంపుర, కరీంనగర్ లొకాలిటీలో ఉన్న ఆస్తి.
శ్రీ సాదమేని కిశోర్ కుమార్ గారు నా క్లయింటు యొక్క దస్తావేజు నెం. 3477/2008, (ఎస్.ఆర్.ఓ. కరీంనగర్) గల దస్తావేజుపై ఎవరైనా అభ్యంతరము కాని, ఆక్షేపణలు గాని యున్న యెడల సంబంధిత ఒరిజినల్ దస్తావేజులతో (5) రోజుల లోగా ఈ క్రింది అడ్రస్‌లో సంప్రదించగలరు. గడువు దాటిన తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.
తేది. 19-11-2024 కరీంనగర్
ఇట్లు: సం/- **బైరెడ్డి మధుసూధన్ రెడ్డి,** అడ్వకేట్
H.No. 2-10-1444, జ్యోతినగర్, కరీంనగర్. సెల్: 98660 26121.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All
CHANGE OF NAME
★**I, Chandramohan Bojja, S/o. Ramesh Bojja,** (Old Name), H.No. 10-1-12, New Urban Colony, Vemulawada, Rajanna Sircilla Dist. T.S my Name was changed to **Devachandra Bojja S/o. Ramesh Bojja** (New Name)
NTK-335457
★**Addagatla Vanitha, D/o. Pochetti,** (Old Name), my Name was changed to **Penta Soumya W/o. Penta Srinivas** (New Name) H.No. 8-6-MA0002, Markandeya Nagar, Vemulawada, Rajanna Sircilla Dist. T.S
NTK-335456
గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

ఎస్సారార్‌లో పుస్తకావిష్కరణ

కమాన్‌చౌరస్తా, నవంబర్ 19: ఎస్సారార్ ప్రభుత్వ ఆర్ట్స్, సైన్స్ కళాశాల వృక్ష శాస్త్ర సహాయ ఆచార్యుడు డాక్టర్ పడాల తిరుపతి రచించిన 'ఏ క్విక్ ఓవర్ వ్యూ టూ ద ఫీల్డ్ ఆఫ్ ప్లాంట్ టిష్యూ కల్చర్' పుస్తకాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కల్వకుంట రామకృష్ణ మంగళవారం కళాశాలలో ఆవిష్కరించారు. ఈ పుస్తకం డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న ఆరో సెమిస్టర్, పీజీ మొదటి, రెండో సంవత్సరం విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని పడాల తిరుపతి తెలిపారు. ఇక్కడ డిగ్రీ కళాశాలల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ కడారు సురేందర్‌రెడ్డి, వృక్షశాస్త్ర విభాగాధిపతి కళాశాల పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ తిరుకోవెల శ్రీనివాస్, కళాశాల స్టాఫ్ క్లబ్ సెక్రటరీ, వాణిజ్యశాస్త్ర సహాయ ఆచార్యుడు డాక్టర్ మల్లారం శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ నితిన్, డాక్టర్ రాజయ్య ఉన్నారు.

24న ఖోఖో జట్ల ఎంపిక

కొత్తపల్లి, నవంబర్ 19: జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా సీనియర్స్ పురుషులు, మహిళల ఖోఖో జట్ల ఎంపిక పోటీలను ఈ నెల 24న నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వై మహేందర్‌రావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో ఉదయం 9.30 నుంచి ఈ పోటీలను నిర్వహిస్తామని, ప్రతిభ చూపిన వారిని వరంగల్ జిల్లాలో నిర్వహించే రాష్ట్ర స్థాయి సీనియర్స్ మహిళలు, పురుషుల పోటీలకు ఎంపిక చేస్తామన్నారు. ఆసక్తి గల క్రీడాకారులు ఉదయం 9గంటలకు అంబేద్కర్ స్టేడియంలో ఒరిజినల్ ఆధార్‌కార్డు, ఫొటోతో హాజరుకావాలన్నారు.

23న లక్షదీపోత్సవం

కరీంనగర్ రూరల్, నవంబర్19: కార్తీకమాసం సందర్భంగా నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలో ఈ నెల 23న కార్తీకమాస లక్షదీపకాంతుల మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు వంగళ లక్ష్మణ్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయ ధర్మాధికారి, వేదపండితుడు పురాణం మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో శనివారం సామూహిక సత్యనారాయణ వ్రతం, తులసీ కల్యాణం, అమ్మవారికి కార్తీక దీపారాధన, మహా మంగళహారతి, అనంతరం లక్ష దీపోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు భాగస్వాములు కావాలని కోరారు.

స్వచ్ఛతతో సంపూర్ణ ఆరోగ్యం

- కలెక్టర్ పమేలా సత్పతి

మానకొండూర్ రూరల్: సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ పమేలా సత్పతి

మానకొండూర్ రూరల్, నవంబర్ 19: ప్రతిఒక్కరూ ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. మంగళవారం మానకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలురు)లో హెచ్ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు మరుగుదొడ్లు వాడి, పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ విషయంపై పరిసర ప్రాంత ప్రజలకు సైతం అవగాహన కల్పించాలన్నారు. అనంతరం ఉపన్యాసాల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, ఎంపీడీవో వరలక్ష్మి, ఎంపీవో కిరణ్‌కుమార్, ఎంఈవో మధుసూదనాచారి, నాయబ్ తహసీల్దార్ సమ్మయ్య, స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ కిషన్ స్వామి, కన్సల్టెంట్ రమేశ్, ఎంఐఎస్ వేణు, ఫెసిలిలేటర్లు కళ్యాణి, రవీందర్, ఉపాధ్యాయులు ఉన్నారు.

కళాభారతి పనుల పరిశీలన

కార్పొరేషన్, నవంబర్ 19: నగరంలోని కళాభారతి ఆధునీకరణ పనులను మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి పరిశీలించారు. కళాభారతిలో లైటింగ్, సౌండ్స్ ఏర్పాటు పనులు, వేదిక, పార్కింగ్ స్థల పనులను అడిగి తెలుసుకున్నారు. ప్రేక్షకుల సీట్ల సంఖ్య, ఏర్పాటు చేయబోయే వివిధ సౌకర్యాల గురించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఇక్కడ అదనపు కలెక్టర్ ప్రపుల్ దేశాయ్, కమిషనర్ చాహత్ భాజ్‌పాయ్, ఇంజినీరింగ్ అధికారులు ఉన్నారు.

పారిశుధ్య మిషన్‌పై సమావేశం

కలెక్టరేట్, నవంబర్ 19: పారిశుధ్య మిషన్‌పై కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మంగళవారం కలెక్టర్ పమేలా సత్పతి అధ్యక్షతన సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అన్ని పాఠశాలల్లో తాగునీటిపై ప్రయోగాత్మకంగా నిరూపించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మిషన్ భగీరథ నీరు, క్లోరినేషన్ నీటి పొదుపు గురించి వివరించాలన్నారు. దవాఖానలో వెలువడే వ్యర్థాలను వేరుచేసే విధానంపై అవగాహన కల్పించాలన్నారు. యూనిసెఫ్ సిబ్బంది ఆర్వో, మిషన్ భగీరథ, భూగర్భ జలాల ప్రాముఖ్యతను తెలిపే ప్రయోగం చేశారు. తర్వాత ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ బాలామణి, డీటీడీవో జనార్దన్, డీపీవో రవీందర్, డీఎంహెచ్‌వో వెంకటరమణ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ అంజన్‌రావు, యూనిసెఫ్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ కిషన్ స్వామి, జిల్లా కోఆర్డినేటర్లు రమేశ్, వేణు ఉన్నారు.

అథ్లెటిక్ పోటీలకు ఎంపిక

కొత్తపల్లి, నవంబర్19: జార్ఖండ్‌లో జరుగనున్న జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలకు స్థానిక భగత్‌నగర్‌లోని సిద్దార్థ హైస్కూల్‌కు విద్యార్థి ఎం సాయిచైతన్య (8వ తరగతి) ఎంపికయ్యాడు. ఇటీవల నిర్వహించిన ఎస్జీఎఫ్ఐ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీల్లో పాల్గొన్న సాయిచైతన్య 80మీటర్ల హడిల్ విభాగంలో మొదటిస్థానం సాధించి బంగారు పతకం కైవసం చేసుకున్నాడు. అలాగే రిలే విభాగంలో బ్రాంజ్ మెడల్ సాధించి ప్రతిభ చాటడంతో జాతీయ పోటీలకు ఎంపిక య్యాడు. పాఠశాల చైర్మన్ దాసరి శ్రీపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి

జమ్మికుంట, నవంబర్19: స్వాతంత్రోద్యమ వీరవనిత ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని మంగళవారం పట్టణంలోని విస్‌డమ్ కాలేజీ ఆవరణలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఝాన్సీలక్ష్మీ బాయి చిత్రపటానికి ప్రిన్సిపాల్ విజేందర్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.

ప్రైవేట్‌లో ఉన్నది అర్హత గల ఉపాధ్యాయులే

- ముఖ్యమంత్రి వ్యాఖ్యలు అర్థరహితం
- పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి శేఖర్‌రావు

మాట్లాడుతున్న యాదగిరి శేఖర్‌రావు

కమాన్‌చౌరస్తా, నవంబర్ 19: ప్రైవేట్ పాఠశాలల్లో ఉపాధ్యాయలకు చదువు, అనుభవం లేదంటూ.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అర్థరహితంగా మాట్లాడుతున్నారని ట్రస్మా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, గౌరవ సలహాదారు, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్‌రావు విమర్శించారు. ప్రైవేట్ పాఠశాలల్లో విద్యాబుద్ధులు నేర్పుతున్నది పూర్తి స్థాయిలో అర్హత, అనుభవం గల ఉపాధ్యాయులే అని పేర్కొన్నారు. ఈ మేరకు నగరంలోని ఓ హోటల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ట్రస్మా ఆధ్వర్యంలో ఏటా ప్రైవేట్ పాఠశాలల్లో ప్రత్యేక శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడంతోపాటు, బీఈడీ, టెట్‌లో అర్హత సాధించిన ఉపాధ్యాయులతో విద్యాబుద్ధులు నేర్పుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో ప్రైవేట్ విద్యాసంస్థల్లో 58శాతం విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పేరుకుపోవడంతో ప్రైవేట్ పాఠశాలల, కళాశాలల్లో సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని పరిస్థితి ఉన్నదన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థల్లో సిబ్బందికి రూ.10లక్షల ఆరోగ్య బీమా, జీవితబీమా అమలయ్యేలా కృషి చేస్తానని హామీఇచ్చారు. నిరుద్యోగులు, ప్రైవేట్ ఉద్యోగుల ఇబ్బందులపై తనకు పూర్తి అవగాహన ఉన్నదని చెప్పారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బరిలో నిలిచి, ట్రస్మా సహకారంతో గెలిచే సత్తా ఉన్నదని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడ పెద్దపల్లి జిల్లా ట్రస్మా అధ్యక్షుడు కేశవరెడ్డి, కరీంనగర్ ట్రస్మా ఉపాధ్యక్షుడు పచ్చునూరి సురేందర్, నాయకులు రంగు శ్రీనివాస్, కొత్త సతీశ్, రవీందర్, ఓదెలు, లక్ష్మారెడ్డి, మల్లేశం, నాగుల శ్రీనివాస్ గౌడ్, బోయినిపల్లి శ్రీధర్ రావు, రావుల శ్రీనివాస్, ప్రైవేట్ విద్యాసంస్థల కరస్పాండెంట్లు, తదితరులు పాల్గొన్నారు.

దేశద్రోహులం కాదు

- దళితబంధు రెండో విడుత నిధులు వెంటనే విడుదల చేయాలి
- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్

హుజూరాబాద్ టౌన్: పోలీస్‌స్టేషన్‌లో బండ శ్రీనివాస్, దళితబంధు బాధితులు

హుజూరాబాద్ టౌన్, నవంబర్ 19: దళితబంధు కోసం పోరాడే తామంతా దేశద్రోహులం కాదని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్ పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్, వేములవాడ పర్యటనలో భాగంగా మంగళవారం రెండోరోజు ముందస్తు అరెస్టులు కొనసాగాయి. సోమవారం ముగ్గురు దళితులను అరెస్ట్ చేయగా, మంగళవారం శ్రీనివాస్‌తో సహా మరో నలుగురు దళితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా బండ శ్రీనివాస్ మాట్లాడుతూ, దళితుల అభ్యున్నతి కోసం తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ పైలెట్ ప్రాజెక్టుగా హుజూరాబాద్‌లో ప్రవేశపెట్టిన దళితబంధు పథకాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగించాలన్నారు. నియోజకవర్గంలో సుమారు 5వేల మంది దళితులకు రెండోవిడుత దళితబంధు రాలేదన్నారు. వెంటనే ఫ్రీజింగ్ ఎత్తివేసి రెండో విడుత దళితబంధు ఇవ్వాలన్నారు. శాంతియుతంగా ధర్నా చేస్తే తమపై కేసులు ఎందుకు నమోదు చేస్తున్నారని ప్రశ్నించారు. తమపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి దళితులపై వివక్ష చూపకుండా.. అందరికీ దళితబంధు అందించాలని కోరారు.

రెండోరోజూ ఠాణాలోనే ..

జమ్మికుంట, నవంబర్19: సీఎం రేవంత్ రెడ్డి వరంగల్ జిల్లాలో పర్యటిస్తున్న నేపథ్యంలో రెండోరోజూ దళితబంధు సాధన సమితి, దళితబంధు లబ్ధిదారులను పోలీసులు అదుపులోనే ఉంచుకున్నారు. ఈ సందర్భంగా దళితబంధు సాధన సమితి నాయకులు అరెస్టులను ఖండించారు. ఇక్కడ నాయకులు కొలుగూరి సురేశ్, మంద రాజేశ్, నరేశ్, ప్రశాంత్, కొలిపాక రక్షిత, శ్రీనివాస్, సంపత్, జీడి అరుణ, గంగారపు రమ ఉన్నారు.

దళితులపై పక్షపాత ధోరణి

వీణవంక, నవంబర్ 19: రాష్ట్ర ప్రభుత్వం దళితులపై పక్షపాత ధోరణి అవలంబిస్తుందని ధర్మసమాజ్ పార్టీ మండలాధ్యక్షుడు సదానందం మండిపడ్డారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆయన మాట్లాడారు. రెండో విడుత దళితబంధు బాధితుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ప్రజా పాలన అంటూనే.. అక్రమ అరెస్టులు ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే దళితబంధు రెండో విడుత నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు ఇక్కడ నాయకులు రవికిరణ్, పృథ్వీరాజ్, రాజు, కిశోర్, చందు, తదితరులు ఉన్నారు.

సర్వేను పరిశీలించిన కమిషనర్

కరీంనగర్ రూరల్: నవంబర్ 19: బొమ్మకల్‌లో చేపట్టిన సమగ్ర సర్వేను నగర పాలక సంస్థ కమిషనర్ చాహత్ భాజ్‌పేయ్ మంగళవారం పరిశీలించారు. గ్రామంలోని రజీయాచమాన్‌లో పలు ఇండ్లలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించి, ఎన్యుమరేటర్లు పలు సూచనలు చేశారు. సర్వేను వేగవంతం చేయాలని వారికి సూచించారు. ఇక్కడ కార్యదర్శి హిద్దాయతూల్లా, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

కార్పొరేషన్, నవంబర్ 19:నగరంలో కొనసాగుతున్న సర్వేను నగర కమిషనర్ చాహత్ భాజ్‌పాయ్, డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి మంగళవారం పరిశీలించారు. ఏ ఒక్క ఇంటిని కూడా వదలిపెట్టకుండా సర్వేను వేగంగా పూర్తి చేయాలన్నారు.

నీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలి

నగరంలో ఎక్కడా కూడా మంచినీటి సరఫరాలో ఇబ్బందులు రాకుండా చూడాలని కమిషనర్ చాహత్ భాజ్‌పాయ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని భగత్‌నగర్, అంబేద్కర్ నగర్‌లోని రిజర్వాయర్లను పరిశీలించారు. ఎక్కడైనా మంచినీటి పైపులైన్ల లీకేజీలుంటే వెంటనే మరమ్మతులు చేయాలన్నారు.

విజ్ కిడ్ కాంటెస్ట్ పోస్టర్ ఆవిష్కరణ

కమాన్‌చౌరస్తా, నవంబర్ 19: పద్మనగర్‌లోని పారమిత హెరిటేజ్ పాఠశాల ఆధ్వర్యంలో ఈ ఏడాది నిర్వహించబోయే 'విజ్ కిడ్ కాంటెస్ట్ 2024' పోస్టర్‌ను పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ఈ ప్రసాదరావు ఆవిష్కరించారు. ఈ కాంటెస్ట్‌కి సంబంధించి రిజిస్ట్రేషన్ ఈ నెల 20 నుంచి డిసెంబర్ 22వరకు ఉంటుందన్నారు. ఈ పరీక్షల్లో ప్రతిభచూపిన ప్రతి తరగతి (5నుంచి 10 తరగతి) నుంచి పది మంది విద్యార్థులకు ₹4లక్షల పారితోషికం ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇక్కడ విద్యాసంస్థల డైరెక్టర్లు ప్రసూన, రష్మిత, అనూకర్ రావు, రాకేశ్, వీయూఎం ప్రసాద్, రమణ, వినోద్‌రావు, హన్మంతరావు, హెచ్ఎం గోపీకృష్ణ, సమన్వయకర్తలు ఉన్నారు.

'నవోదయ'లో పరిమిత సీట్లకు దరఖాస్తుల గడువు పెంపు

చొప్పదండి, నవంబర్ 19: చొప్పదండి నవోదయ విద్యాలయంలో పరిమిత సీట్లకు ప్రవేశ పరీక్ష దరఖాస్తుల గడువును ఈ నెల 26వ తేదీకి పెంచినట్లు ప్రిన్సిపల్ పీ మంగతాయారు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 9, 11 తరగతుల్లో పరిమిత ఖాళీలకు ఈ నెల 19వరకు ఉన్న దరఖాస్తు గడువును సాంకేతిక కారణాలతో 26కి పెంచామన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా విద్యార్థులు 2025-2026 విద్యా సంవత్సరం కోసం వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో 8, 10తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని తెలిపారు.

తీర్థయాత్రలకు ప్యాకేజీలు

- ఆర్టీసీ డీఎం వీ రవీంద్రనాథ్

శంకరపట్నం, నవంబర్ 19: టీజీఆర్టీసీ బస్సుల్లో తీర్థయాత్రలకు వెళ్లే వారి కోసం రెండు రకాల ప్యాకేజీలు ఉన్నట్లు హుజూరాబాద్ ఆర్టీసీ డీఎం వీ రవీంద్రనాథ్ తెలిపారు. మంగళవారం కేశవపట్నం బస్టాండ్‌లో ఆయన మాట్లాడారు. శబరిమలకు వెళ్లే అయ్యప్ప దీక్షాపరులు బస్సు బుక్ చేసుకుంటే గురుస్వామికి ఉచితంగా సీటు కల్పిస్తామన్నారు. ఒకటి కంటే ఎక్కువ బస్సులను బుక్ చేస్తే ఒక్కో బస్సుకు ప్రతిరోజూ ₹300 కమీషన్ చెల్లిస్తామన్నారు. ప్రతి బస్సులో ఇద్దరు మణికంఠ స్వాములు, ఇద్దరు వంట మనుషులు, ఒక అటెండర్‌కు ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. శుభకార్యాలు, విహార యాత్రలకు కిలోమీటర్ ప్రకారం సూపర్ లగ్జరీ బస్సుకు ధర ₹59, ఎక్స్‌ప్రెస్‌కు ₹62 ఉందని చెప్పారు. శబరిమలకు వెళ్లే ప్రతి బస్సు బుకింగ్‌పై ₹20వేల రాయితీని పొందవచ్చని, ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఉత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

హుజూరాబాద్ టౌన్, నవంబర్19: ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని, తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను ఈ నెల 21న ఘనంగా జరుపుకోవాలని ముదిరాజ్ మహాసభ నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలో దశాబ్ది ఉత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఇక్కడ ముదిరాజ్ మహాసభ అధ్యక్షురాలు బండారి లావణ్య, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ గొడుగు సమ్మయ్య, కావ్య, రాజశేఖర్, శ్రీనివాస్, ప్రవీణ్, తదితరులు ఉన్నారు.

గన్నేరువరం, నవంబర్ 19: గుండ్లపల్లిలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాల పోస్టర్ ముదిరాజ్ మహాసభ నాయకులు ఆవిష్కరించారు. ముదిరాజ్ మహాసభ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు ఇక్కడ జిల్లా నాయకులు గూడెల్లి తిరుపతి, ముదిరాజ్ మహాసభ మండలాధ్యక్షుడు చింతల రవి, నాయకులు గూడెల్లి మల్లేశం, బొజ్జ శ్రీనివాస్, గట్టు నాగయ్య, శ్రీనివాస్, బోయిని కుమార్, అంజయ్య, చింతల మహేశ్ ఉన్నారు.

ఘనంగా బాలల దినోత్సవం

వీణవంక, నవంబర్ 19: వీణవంక, మామిడాలపల్లిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. అనంతరం నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఇక్కడ ఎంఈవో శోభారాణి, వీణవంక హెచ్ఎం పులి అశోక్‌రెడ్డి, టీచర్లు శాంత, సరోజన, సునీత, రమ, వెంకట్రాజం, రాజశేఖర్, వేణుగోపాలస్వామి, రాజు, సంపత్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

రామడుగు, నవంబర్19: వెలిచాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. అసిస్టెంట్